# Meeting of Bangladesh, Bhutan, India and Nepal Motor Vehicles Agreement (BBIN MVA)

March 08, 2022

# బంగ్లాదేశ్, భూటాన్, భారత్ మరియు నేపాల్ మోటారు వాహనాల ఒప్పందానికి (బీబీఐఎన్ ఎంవీఏ) సంబంధించిన సమావేశం

మార్చి 08, 2022

1. బీబీఐఎన్ ఎంవీఏ (BBIN MVA)కు సంబంధించి భారత్, బంగ్లాదేశ్, మరియు నేపాల్ సమావేశం 2022 మార్చి 7-8 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో భూటాన్ పరిశీలక దేశంగా పాల్గొంది. భారతీయ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ Ms. స్మితా పంత్ నేతృత్వం వహించారు. బంగ్లాదేశ్ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన డైరెక్టర్ జనరల్ (దక్షిణాసియా) శ్రీ ఎ.టి.ఎం. రోకెబుల్ హక్ సారథ్యం వహించారు. నేపాల్ ప్రతినిధి బృందానికి భౌతిక మౌలిక సదుపాయాలు మరియు రవాణా శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ కేశబ్ కుమార్ శర్మ నేతృత్వం వహించారు. భూటాన్ పరిశీలక బృందానికి న్యూఢిల్లీలోని రాయల్ భూటానీస్ రాయబార కార్యాలయం ఫస్ట్ సెక్రటరీ శ్రీ థిన్లే నోర్బు సారథ్యం వహించారు.

2. బంగ్లాదేశ్, భూటాన్, భారత్ మరియు నేపాల్ మధ్య ప్రయాణికుల, వ్యక్తిగత ఇంకా కార్గో వాహనాల రాకపోకలకు సంబంధించిన నియంత్రణల కోసం ఉద్దేశించిన బీబీఐఎన్ మోటారు వాహనాల ఒప్పందం (ఎంవీఏ) అమలు చేయడానికి అవసరమైన ప్రయాణికుల మరియు కార్గో ప్రోటోకాల్స్ గురించి చర్చించేందుకు ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ ఒప్పందం 2015 జూన్ 15న కుదిరింది. కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి తర్వాత ఈ గ్రూప్ సమావేశం కావడం ఇదే తొలిసారి. చివరిసారిగా భేటీ 2020 ఫిబ్రవరి నెలలో జరిగింది.

3. ఈ సమావేశం సందర్భంగా, బీబీఐఎన్ ఎంవీఏను మూడు దేశాలు అమలు చేయడం కోసం భారత్, బంగ్లాదేశ్ మరియు నేపాల్ సంతకాలు చేయడానికి వీలు

కల్పించే ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ), భూటాన్ ద్వారా ఎంవీఏ యొక్క పెండింగ్‌లో ఉన్న ఆమోదం ఖరారు చేయబడింది. బీబీఐఎన్ ఎంవీఏ అమలు కోసం అత్యున్నత స్థాయిలో చేసిన కట్టుబాట్లను గుర్తు చేసుకుంటూ, దీని అమలు మరింత జోరందుకోవడానికి వీలుగా సాధ్యమైనంత త్వరగా ఎంఓయూ కుదుర్చుకోవాలన్న అభిప్రాయాన్ని ప్రతినిధి బృందాలు వ్యక్తం చేశాయి.

4. వాణిజ్యం అలాగే ప్రజా సంబంధాలకు వీలు కల్పించేలా తమ మధ్య వాహన రాకపోకలు సజావుగా జరిగేందుకు బీబీఐఎన్ ఎంవీఏను వేగంగా అమలులోకి తీసుకురావడం యొక్క ప్రాధాన్యతను ఆయా దేశాలు పునరుద్ఘాటించాయి. ప్రయాణికుల అలాగే కార్గో ప్రోటోకాల్‌ను ఖరారు చేయడం ద్వారా ఎంవీఏను అమలులోకి తీసుకురావడం అనేది మరింతగా ఉప-ప్రాంతీయ సహకారాన్ని పెంచుకోవడం ద్వారా బీబీఐఎన్ దేశాల మద్య వాణిజ్యం ఇంకా ప్రజా సంబంధాల పూర్తి సామర్థ్యాన్ని సాకారం చేసేందుకు దోహదం చేయనుంది.

5. బీబీఐఎన్ ఎంవీఏ అమలుకు సంబంధించిన ప్రయాణికుల మరియు కార్గో ప్రోటోకాల్స్ సాధ్యమైనంత తర్వగా ఖరారు చేయడానికి నిర్దిష్ట చర్యలు ఇంకా కాల వ్యవధులపై ప్రతినిధి బృందాలు అంగీకారం తెలిపాయి. ఈ సమావేశానికి ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) సాంకేతిక మరియు మేధోపరమైన తోడ్పాటును అందించింది.

**న్యూఢిల్లీ**
**మార్చి 08, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.